సాక్షి
పల్నాడు
శుక్రవారం । 11 । అక్టోబర్ । 2024



దుర్గమాయమ్మ...

బెల్లంకొండ: మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మీ దేవీ నిలయంలో గురువారం మహాలక్ష్మీ అమ్మవారు విజయ దుర్గా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



ధాన్యలక్ష్మీ పాహిమాం

అచ్చంపేట: స్థానిక శ్రీసీతారామస్వామి వారి దేవాలయంలో సీతాదేవి ధాన్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే వాసవీ మాత దుర్గాదేవిగా భక్తులను కనువిందు చేశారు.

కనక దుర్గాయైనమః



చుండూరు(వేమూరు): దుర్గాష్టమి సందర్భంగా వలివేరులో అమ్మవారు కనక దుర్గా దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి అమ్మను కీర్తించారు.

న్యూస్‌రీల్

వైభవంగా శిడిమాను ఉత్సవం



శిడిమాను ఉత్సవంలో భక్తజనం

మాచర్ల రూరల్: గ్రామ ప్రజలంతా ఐక్యంగా, శాంతియుతంగా గ్రామ దేవత ముత్యాలమ్మ జాతరను వైభవంగా నిర్వహించుకోవటం ఆనందకరమని మాచర్ల, గిద్దలూరు ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ముత్తుముల్ల అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జమ్మలమడక గ్రామంలో ముత్యాలమ్మ జాతర సందర్భంగా శిడిమాను ఉత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రెండేళ్లకొకసారి గ్రామంలో నిర్వహించే ముత్యాలమ్మ జాతరలో గ్రామ సాంప్రదాయాలను పెద్దల ఆచారాలను మరువకుండా ప్రజలంతా వర్గాలకు, పార్టీలకు అతీతంగా సమష్టిగా ముత్యాలమ్మ పండుగ నిర్వహించుకోవటం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయంలో ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించి శిడిమాను ఉత్సవాన్ని ప్రారంభించారు. టీడీపీ నాయకులు కుర్రి శివారెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, పంగులూరి పుల్లయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఎటువంటి అలజడులు జరగకుండా గురజాల డీఎస్పీ నాగేశ్వరరావు నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



శిడిమాను ఉత్సవంలో ఎమ్మెల్యే జేబీఆర్, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



ఆది దంపతుల విహారం

శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తుల ఊరేగింపు కార్యక్రమం గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా సాగింది. అలంకరించిన పల్లకిపై ఆదిదంపతులను అధిష్టింపచేసి తమ భుజాలపై మోసుకుంటూ భక్తులు ఊరేగింపు కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. - విజయవాడ



దుర్గతులు బాపి...

అమరావతి: పవిత్ర పుణ్యక్షేత్రమైన అమరావతి క్షేత్రంలో శ్రీదేవీ శరన్నవ రాత్రి మహోత్సవాలలో భాగంగా శ్రీ బాల చాముండికా సమేత అమరేశ్వరాలయంలో గురువారం బాలచాముండేశ్వరి అమ్మవారిని దుర్గతులను రూపుమాపే దుర్గాదేవిగా అలంకరించారు. దుర్గాష్టమి సందర్భంగా దుర్గాదేవిగా బాల చాముండేశ్వరి అమ్మవారు భక్తులచే పూజలందుకున్నారు. సహస్ర కుంకుమార్చన, దేవీఖడ్గ మాల, త్రిశల, లలితా సహస్రనామార్చన, శ్రీచక్రార్చన వంటి పూజకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలోని జ్వాలాముఖి, మహిషాసుర మర్దని అమ్మవార్లకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్యకాపరమేశ్వరి దేవాలయం, కోదండరామాలయాల్లో దుర్గాదేవిగా అమ్మవార్లు దర్శనమిచ్చారు.

షాపులు 129 - దరఖాస్తులు 1677

పల్నాడులో తగ్గిన దరఖాస్తుదారులు

- మద్యం వ్యాపారులకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుంది
- నిర్భయంగా ముందుకు రావాలి
- ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్
- నేటితో ముగియనున్న గడువు

నరసరావుపేట టౌన్: జిల్లాలో నూతన మద్యం దుకాణాల కోసం వచ్చిన దరఖాస్తులు ఇతర జిల్లాలతో పోల్చుకుంటే తక్కువగా వచ్చాయని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ వెల్లడించారు. గురువారం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విజయవాడ, ఏలూరు నగరాల్లో అధికశాతం మద్యం దుకాణాల కోసం దరఖాస్తులు రాగా పల్నాడు జిల్లాలో వచ్చిన దరఖాస్తులు తక్కువగా ఉన్నాయన్నారు. కొంత మంది పాత మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి అపోహలు సృష్టిస్తున్నారని దీంతో దరఖాస్తు చేసేందుకు నూతనంగా వచ్చే వ్యాపారులు వెనకడుగు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వ్యాపారులపై ఎటువంటి రాజకీయ ప్రభావం ఉండదని నిర్భయంగా దరఖాస్తు చేసుకోవాలని, లాటరీలో దుకాణాలు పొందిన లైసెన్స్‌దారులకు ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు కార్యాలయాలకు రాకుండా ఆన్‌లైన్ ద్వారా ఇంటి నుంచే అప్లికేషన్ పెట్టవచ్చన్నారు.



మాట్లాడుతున్న డీసీ కె. శ్రీనివాస్

ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్ పెట్టలేని వారికోసం జిల్లాలో 16 సెంటర్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో 129 షాపులకు గాను 1677 దరఖాస్తులు ఇప్పటికి అందాయన్నారు. అదే విధంగా నరసరావుపేట నియోజకవర్గంలో 17 మద్యం షాపులకు 194 దరఖాస్తులు నేటికి వచ్చాయన్నారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా పరిధిలో వెంకటేశ్వర విజ్ఞాన మందిరం, పల్నాడు జిల్లా సంబంధించి నరసరావుపేటలోని టౌన్ హాల్‌లో ఈ నెల 14వ తేదీ లాటరీ పద్ధతి ద్వారా లైసెన్స్‌లు ఖరారు చేస్తారన్నారు. 15వ తేదీ వరకు ప్రభుత్వ మద్యం దుకాణాలు వినియోగంలో ఉంటాయని 16వ తేదీ నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు అమల్లోకి వస్తాయని తెలిపారు. తక్కువగా దరఖాస్తులు వచ్చిన దుకాణాలను పరిశీలించి వాటిని రీటెండరింగ్ పిలుస్తారన్నారు.

క్లుప్తంగా

ఏఆర్ అదనపు ఎస్పీ రామచంద్ర రాజుకు ఎస్పీగా పదోన్నతి

విజయనగరం పీటీసీ ప్రిన్సిపాల్‌గా బదిలీ

నరసరావుపేట: పల్నాడు జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీగా పనిచేస్తున్న డి.రామచంద్రరాజుకు ఏఆర్ ఎస్పీగా పదోన్నతి లభించింది. దీంతో పాటు ఆయనను విజయనగరం శిక్షణా కేంద్ర ప్రిన్సిపాల్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో పల్నాడుకు ఎవరినీ నియామకం చేయలేదు. పల్నాడు జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఆయన ఏఆర్ అదనపు ఎస్పీగా కొనసాగుతున్నారు.

బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం


డీఈఓ వెంకటేశ్వర్లు

నరసరావుపేట ఈస్ట్: ఏపీ సమగ్ర శిక్ష సొసైటీ (పాఠశాల విద్యాశాఖ) నిర్వహిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఏపీ మోడల్ స్కూల్స్ హాస్టల్‌లో బోధనేతర సిబ్బంది ఖాళీలను అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో–ఆర్డినేటర్, డీఈఓ ఎం.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఖాళీలను 2024–25 విద్యా సంవత్సరానికి గాను భర్తీ చేస్తున్నట్టు వివరించారు. కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో 3వ కేటగిరి కింద హెడ్‌కుక్ 6 పోస్టులు, అసిస్టెంట్ కుక్స్ 46, వాచ్ ఉమెన్ 5, స్కావెంజర్స్ 13, స్వీపర్స్ 15,

- 4వ కేటగిరి కింద చౌకీదార్ పోస్టులు 4, హెడ్ కుక్ 4, అసిస్టెంట్ కుక్ 3 ఖాళీలు ఉన్నట్టు వివరించారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 15వతేదీ లోగా మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

ఇసుక తవ్వేసి.. మసకేసి..

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- దొంగమార్గంలో ఇతర ప్రాంతాలకు తరలింపు
- పట్టపగలు, అనుమతులు లేకుండా సరఫరా
- పట్టుబడిన లారీలు, ట్రాక్టర్లు



గింజుపల్లి రీచ్‌లో ఇసుక కుప్పలు



పట్టుబడిన ఇసుక లారీలు, ట్రాక్టర్లు

అచ్చంపేట: మండల కేంద్రం నుంచి దొంగమార్గంలో ఇసుక దర్జాగా తరలిపోతోంది. అడిగేవాడు, ప్రశ్నించే వాడు లేడన్న ధైర్యంతో ఇసుకను యథేచ్ఛగా తవ్వేసి అమ్మేసుకుంటున్నారు. ఇందుకు ఉదాహరణ గురువారం పట్టుబడిన లారీలే. అచ్చంపేట, పెదపాలెం, కొండూరు, దొడ్లేరు, బెల్లంకొండ మీదుగా పిడుగురాళ్ల మెయిన్ రోడ్డుకు అక్రమ రవాణా చేస్తున్న నాలుగు ఇసుక లారీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దారు జి.శ్రీనివాస యాదవ్ తన సిబ్బందితో కొండూరు వద్ద కాపుకాసి నాలుగు ట్వల్వ్ టైర్ లారీలను అదుపులోకి తీసుకుని అచ్చంపేట పోలీసులకు అప్పగించారు.

అదుపులోకి రాని తవ్వకాలు–రవాణా

అధికారులు ఎంత కాపుకాసినా, రాత్రిళ్లు కాపాలా ఉంటున్నా ఇసుక అక్రమ తవ్వకాలను, అక్రమ రవాణాను అధికారులు పూర్తిస్థాయిలో నియంత్రించ లేకపోతున్నారు. అక్రమార్కులు యథేచ్ఛగా రీచ్‌లలో తమ ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారు. నదిలో రాత్రిళ్లు పొక్లయినర్స్‌తో ఇసుకను తవ్వి కుప్పలు చేసుకోవడం, తమను ఎవ్వరూ ఏమీ చేయలేరన్న ధీమాతో ట్వల్వ్ టైర్ లారీలు, ట్రాక్టరులతో దొంగదారిన ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మండలంలోని గింజుపల్లి ఇసుక రీచ్‌లో అర్ధరాత్రి 2 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని గ్రామస్తుల కథనం. తాడువాయి, కొత్తపల్లి, కోగంటివారిపాలెం, కోనూరు, కస్తల, చామర్రు గ్రామాల నుంచి కూడా ట్రాక్టర్లు లారీలలో ఇసుక తరలి వెళుతోంది. అన్ని అనుమతులున్న లారీలు మాదిపాడు వద్దగల స్టాక్ పాయింట్‌లో లోడ్ చేయించుకుని అచ్చంపేట, వేల్పూరు, క్రోసూరు, సత్తెనపల్లి మీదుగా పిడుగురాళ్ల రోడ్డు ఎక్కాల్సి ఉంది. కానీ మాదిపాడు స్టాక్ పాయింట్‌లో ఇసుక అయిపోవడంతో గింజుపల్లి, చింతపల్లి, తాడువాయి, కొత్తపల్లి, చామర్రు, కోగంటి వారిపాలెం, అంబడిపూడి, కోనూరు, కస్తల గ్రామాల్లో అక్రమ తవ్వకాలు చేపట్టారు.

అదుపులో 9 ఇసుక లారీలు, 10 ట్రక్కులు

ఇటీవల కాలంలో అంటే గత వారం రోజులలోపు అక్రమంగా రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడి పోలీస్ స్టేషన్‌లో ఉన్న లారీలు 9, ట్రాక్టరు ట్రక్కులు 10 వరకు ఉన్నాయి. మరికొన్ని కోర్టులో పెనాల్టీలు చెల్లించి విడిపించుకుపోయిన వాహనాలు చాలా ఉన్నాయి.

నిఘా పెట్టి స్వాధీనం చేసుకున్నాం



దొంగదారిన ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకుని కొండూరు వద్ద నిఘా ఉంచాం. కొండూరు వద్దకు నాలుగు ఇసుక లారీలు లోడ్‌తో రావడంతో వాహనాలను పరిశీలించాం. ఎలాంటి అనుమతులుగాని, బిల్లులు కాని లేవు. వెంటనే అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించి సీఐకి అప్పగించాం. వాటిపై కేసులు నమోదు చేయించాం.

–జి.శ్రీనివాస యాదవ్, తహసీల్దారు, అచ్చంపేట.

కళ్లుగప్పి తరలించేస్తున్నారు



ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా రెండు రూట్లల్లో జరుగుతోంది. మేము మాదిపాడు రూట్‌లో నిఘా ఉంచినపుడు కోనూరు రూట్‌లోని రీచ్‌లలో ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. కోనూరు రీచ్‌లలో నిఘా ఉంచినప్పుడు మాదిపాడు వైపు రీచ్‌లలో తవ్వకాలు చేస్తున్నారు. అయినా తమ సిబ్బంది నడిజామున రెండు గంటల వరకు కాపాలా ఉంటున్నారు. ఆ విషయం తెలుసుకుని రెండు గంటల తరువాత తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఏదీ ఏమైనా పూర్తిస్థాయిలో అక్రమ రవాణాను నిలువరిస్తాం.

– వెంకటప్రసాద్, సీఐ, అచ్చంపేట

అధికారుల నిర్లక్ష్యంపై నిరసన



అమరావతి–క్రోసూరు రహదారిపై ధర్నా చేస్తున్న మల్లాది ఎస్సీ కాలనీవాసులు

అమరావతి: మండల పరిధిలోని మల్లాది వద్ద కృష్ణానదిలో బుధవారం బాలుడు నీటమునిగి గల్లంతైన ఘటనలో అధికారులు నిర్లక్ష్యం వహించారంటూ గ్రామస్తులు గురువారం రాత్రి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే.. మల్లాది ఎస్సీ కాలనీకి చెందిన సామియేలు రాజు అనే బాలుడు బుధవారం స్నేహితులతో కలిసి కృష్ణానదిలో ఈతకొడుతూ గల్లంతయ్యాడు. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లు మల్లాది నుంచి దిగువన దిడుగు గ్రామం వరకు గాలించారు. అయితే ఎటువంటి ఫలితం కానరాకపోవటంతోపాటుగా చీకటి పడటంతో గాలింపు చర్యలు నిలిపివేశారు. గురువారం ఉదయం నుంచి గ్రామస్తులు కొందరు పడవలు వేసుకుని దిడుగు వరకు గాలించారు. అయితే బాలుడు గల్లంతై 24 గంటలు గడిచినా ఎన్‌డీఆర్‌ఎఫ్ టీంను కూడా పిలిపించలేదంటూ బాలుడి సంబంధీకులు నిరసన చేపట్టారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సుమారు 150 మందికి పైగా మల్లాది గ్రామం వద్ద అమరావతి–క్రోసూరు రహదారిపై గల్లంతైన బాలుడి ఫొటోలను ప్రదర్శిస్తూ ధర్నా నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్న సీఐ ఎం.శ్రీనివాసరావు గ్రామస్తులతో మాట్లాడుతూ గల్లంతైన బాలుడిని గాలించటానికి ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. మల్లాది నుంచి దిడుగు వరకు గాలింపు చర్యలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఈ రాత్రికే ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందిచే గాలింపు చర్యలు చేపడతామని హామీ ఇవ్వటంతో గ్రామస్తులు ధర్నా విరమించారు.

ఏసీఏ అండర్–14 మ్యాచ్‌లు ప్రారంభం

నరసరావుపేట ఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం ఏసీఏ గ్రూప్–బి అండర్–14 బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. తొలి మ్యాచ్‌లో శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న అనంతపురం జట్టు తొలిరోజు ఆట ముగిసే సమయానికి 6 వికెట్లు నష్టానికి 91 పరుగులు చేసింది. జట్టులోని భువన్ 28 పరుగులు సాధించాడు. శ్రీకాకుళం బౌలర్లు యోజిత్ 8 ఓవర్లలో 7 పరుగులు, సాత్విక్ 12 ఓవర్లలో 13 పరుగులు ఇచ్చి చెరో వికెట్ సాధించి అనంతపురంను కట్టడి చేశారు. శుక్రవారం రెండవ రోజు ఆట కొనసాగనుంది. మ్యాచ్‌ను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు పర్యవేక్షించారు.

ఉచిత వినికిడి పరికరాలకు దరఖాస్తుల స్వీకరణ

నరసరావుపేట: పాత ప్రభుత్వ హాస్పిటల్‌లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఉచిత వినికిడి పరీక్షలు, పరికరాల కోసం ఈనెల 14న దరఖాస్తులు స్వీకరిస్తామని డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రవి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్ జిరాక్స్, రెండు పాసుపోర్టు ఫొటోలు, రేషన్ కార్డు జిరాక్స్, సదరం సర్టిఫికెట్ తీసుకొని సెంటర్‌కు రావాలని కోరారు.

ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పోరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదలాయించబడినది, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం పందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదేమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ–వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తము** కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ** వారిచే ఇ–వేలం అమ్మకం ద్వారా **ది. 29-10-2024**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు **సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము** ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1 మెస్సర్స్ జి. పరంధామయ్య & కో కాటన్ జిన్నింగ్ మిల్, సర్వే నెం. 133/ఎ/బి, డి.నెం. 6-47, జీటి రోడ్డు, గణపవరం, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా, ఏపి - 522619. **2. శ్రీ గోరంట్ల పున్నయ్య (మేనేజింగ్ పార్టనర్),** తండ్రి : పరంధామయ్య, డి.నెం. 4-5-3, నవభారత్ నగర్, 2వ లైన్, రింగ్‌రోడ్డు, గుంటూరు, ఎ.పి. - 522006. **3. శ్రీ అంబటి వెంకటేశ్వరరావు (హామీదారు)** తండ్రి : నాగయ్య (లేటు), డి.నెం. 2-455, సాంబశివనగర్, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఏపి - 522616. **4. శ్రీ అంబటి పున్నయ్య (హామీదారు),** తండ్రి : గరటయ్య, డి.నెం. 4-378, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి. - 522616. **5. శ్రీమతి గోరంట్ల ఉషారాణి (హామీదారు)** భర్త : పున్నయ్య, డి.నెం. 4-5-3, నవభారత్ నగర్, 2వ లైన్, రింగ్‌రోడ్డు, గుంటూరు, ఎ.పి. - 522006. **6. శ్రీమతి అంబటి బావమ్మ (హామీదారు)** భర్త : పున్నయ్య, డి.నెం. 4-378, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి. - 522616. **7. శ్రీమతి అంబటి శైలజ (హామీదారు)** భర్త : రాజశేఖర్, డి.నెం. 4-379, పండరీపురం, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా, ఎ.పి. - 522616.

బకాయి మొత్తం : ది. 27-11-2022 నాటికి రూ. 8,65,90,802.32/- (అక్షరాలా ఎనిమిది కోట్ల అరవై ఐదు లక్షల తొంభై వేల ఎనిమిది వందల రెండు రూపాయల ముప్పై రెండు పైసలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు : 1) మెస్సర్స్ గోరంట్ల పరంధామయ్య & కంపెనీ కాటన్ జిన్నింగ్ మిల్స్ కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ గోరంట్ల పున్నయ్యచౌదరి, తండ్రి : పరంధామయ్య చౌదరి గారి పేరిట ఎ.పి., పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & గ్రామ పంచాయితీ, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్ ఇలాకా, నర్సరావుపేట రిజిస్ట్రర్ జిల్లా, డి.నెం. 6-47, సర్వే నెం. 133-ఎ/బి వద్ద ఎకరా 4.15 సెంట్లు విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి మరియు బిల్డింగ్, అందలి నిర్మించిన ఎసిసి రూఫ్ షెడ్స్. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 17/1974, తేది : 09-01-1974) డాక్యుమెంట్ ప్రకారం హద్దులు : **తూర్పు :** వి. శేషయ్య గారి ఆస్తి, **పడమర :** గోరంట్ల పరంధామయ్య & కంపెనీ కాటన్ జిన్నింగ్ మిల్స్‌కి చెందిన ఆస్తి కొంత వరకు & టి. సుబ్బారావు గారి ఆస్తి కొంత వరకు, **ఉత్తరం :** వి. శేషయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **దక్షిణం :** పి. తిరుపతి గారి ఆస్తి.

2) మెస్సర్స్ గోరంట్ల పరంధామయ్య & కంపెనీ కాటన్ జిన్నింగ్ మిల్స్ కి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ శ్రీ గోరంట్ల పున్నయ్యచౌదరి, తండ్రి : పరంధామయ్య చౌదరి గారి పేరిట ఎ.పి., పల్నాడు జిల్లా, నాదెండ్ల మండలం, గణపవరం గ్రామం & గ్రామ పంచాయితీ, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్ ఇలాకా, నర్సరావుపేట రిజిస్ట్రర్ జిల్లా, డి.నెం. 6-47, సర్వే నెం. 133-ఎ/ఎ వద్ద ఎకరా 2.00 సెంట్లు విస్తీర్ణంలోని ఇండస్ట్రియల్ భూమి మరియు అందలి నిర్మించిన ఆర్‌సిసి బిల్డింగ్ మరియు ఎసిసి రూఫ్ షెడ్స్. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2325/1972, తేది : 01-12-1972) డాక్యుమెంట్ ప్రకారం హద్దులు : **తూర్పు :** వి. నారాయణ గారి ఆస్తి, **పడమర :** పోరంబోకు రోడ్డు, **ఉత్తరం :** టి. సుబ్బారావు గారి ఆస్తి, **దక్షిణం :** సి. అప్పయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి, కంబైన్డ్ ఆస్తికి హద్దులు : ఆస్తి మొత్తం విస్తీర్ణం : ఎకరా 6.15 సెంట్లు, **వాస్తవ హద్దులు : తూర్పు :** వి. శేషయ్య మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** పోరంబోకు రోడ్డు ఎన్‌హెచ్-16 & టి. సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** వి. శేషయ్య గారి ఆస్తి మరియు టి. సుబ్బారావు గారి ఆస్తి, **దక్షిణం :** పి. తిరుపతి గారికి విక్రయించిన ఆస్తి కొంత వరకు & సి. అప్పయ్య మరియు ఇతరులకు చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ. 7,64,10,000/- ధరావత్తు : రూ. 76,41,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 7,64,100/-

2) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1. మెస్సర్స్ శంకర సాయి కాటన్ ట్రేడర్స్, డి.నెం. 9-71, ఎస్.హెచ్-4, లాల్‌పురం రోడ్డు, గుంటూరు, ఏపి. - 522003. ప్రొప్రయిటర్ : శ్రీ అన్నెం రమణారెడ్డి, తండ్రి : అన్నెం పెద్దిరెడ్డి, డి.నెం. 19-11-06, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజారు, గుంటూరు, ఏపి - 522003. **శ్రీ అన్నెం వెంకట నాగ శివారెడ్డి,** తండ్రి : రమణారెడ్డి, డి.నెం. 19-11-20, బోయపాటివారి వీధి, సంగడిగుంట, గుంటూరు బజారు, గుంటూరు, ఏపి - 522003. **శ్రీమతి మాచర్ల కాశమ్మ,** భర్త : కాశయ్య, డి.నెం. 19-15-334, ఇందిరా ప్రియదర్శిని కాలనీ, 10వ లైన్, గుంటూరు, ఏపి - 522003.

బకాయి మొత్తం : ది. 29-11-2020 నాటికి రూ. 1,98,53,557.02/- (అక్షరాలా ఒక కోటి తొంభై ఎనిమిది లక్షల యాభై మూడు వేల ఐదు వందల యాభై ఏడు రూపాయల రెండు పైసలు మాత్రమే) కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు : ఎ) శ్రీ అన్నెం రమణారెడ్డి, తండ్రి : పెద్దిరెడ్డి గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, నల్లచెరువు సెంటర్ దగ్గర, రామ్ రహీమ్ కాలనీ, పత్తి డి.నెం. 68-34-1962, వార్డు నెం. 22, టి.ఎస్.నెం. 731 వద్ద 106.80 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ స్థలము. హద్దులు : **తూర్పు :** ఇతరులకు చెందిన ప్లాట్ నెం. 34, **దక్షిణం :** ఇ. వెన్నమ్మ గారి ఆస్తి, **పడమర :** 20 అ॥ వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 15 & 16

రిజర్వు ధర : రూ. 22,69,000/- ధరావత్తు : రూ. 2,26,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 22,690/-

బి) శ్రీమతి మాచర్ల కాశమ్మ, భర్త : కాశయ్య గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, సంగడిగుంట, 10వ లైన్ ఐపిడి కాలనీ, మున్సిపల్ వాటర్ ట్యాంక్ ఎదురుగా, కొత్త డి.నెం. 69-17-1231, డి.నెం. 19-15-368, ఆర్.ఎస్.నెం. 1151, 1152 & 1153 వద్ద ప్లాట్ నెం. 479 కి చెందిన 88.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ & ఎసి షీట్ రూఫ్ ఫస్ట్ ఫ్లోర్ బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** రాజ్యలక్ష్మి గారి ప్లాట్ నెం. 480, **పడమర :** సి.హెచ్.శ్రీను గారి ప్లాట్ నెం. 478, **ఉత్తరం :** 20 అ॥ వెడల్పు మున్సిపల్ సిసి రోడ్డు, **దక్షిణం :** యు. రోజారాణి గారి ప్లాట్ నెం. 492

రిజర్వు ధర : రూ. 26,40,000/- ధరావత్తు : రూ. 2,64,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,400/-

సి) శ్రీ అన్నెం వెంకట నాగ శివారెడ్డి, తండ్రి : రమణారెడ్డి గారి పేరిట గుంటూరు, పెదకాకాని గ్రామ పంచాయితీ & మండలం, స్వర్ణపురి కాలనీ & కాశీ గార్డెన్, ఆర్.ఎస్.నెం. 12, 13/ఎ & 13/బి వద్ద ప్లాట్ నెం. 160కి చెందిన 200.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** వీరవల్లి నాగేంద్రమ్మ గారి ప్లాట్ నెం. 176, **పడమర :** ప్లాట్ నెం. 161, **ఉత్తరం :** రావినేని లీలా & కాజా ఉమా గార్ల ఆస్తి.

రిజర్వు ధర : రూ. 17,00,000/- ధరావత్తు : రూ. 1,70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 17,000/-

డి) శ్రీ అన్నెం వెంకట నాగ శివారెడ్డి, తండ్రి : రమణారెడ్డి గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, నల్లపాడు రోడ్డు, ఆదర్శ్ నగర్, సమీప డి.నెం. 25-16-300, కొత్త డి.నెం. 88-7-2955, వార్డు నెం. 25, అంకిరెడ్డిపాలెం డి.నెం. 118 వద్ద 370.00 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన 'శివ కృష్ణ గ్రాండ్' నందు అవిభక్త వాటా 37.00 చ॥గ॥ల ఆస్తితో పాటు మొదటి అంతస్తు నందు ఫ్లాట్ నెం. 102కి చెందిన నివాస ఫ్లాట్. (బిల్ట్ అప్ ఏరియా : 1014 చ॥అ॥లు) **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** లిఫ్ట్, మెట్లు & కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 31,95,000/- ధరావత్తు : రూ. 3,19,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 31,950/-

3) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ షేక్ అమీర్‌వలీ (ఋణగ్రహీత), తండ్రి : మస్తాన్‌వలీ. చిరునామా : ఫ్లాట్ నెం. 201, శ్రీ శారద టవర్స్, 5వ లైన్, సీతారామ నగర్, గుంటూరు - 522001. **శ్రీమతి షేక్ మస్తాన్‌బీ లేటు** (కో–అబ్లిగెంట్ / హామీదారు) చట్టపరమైన వారసులు : 1) షేక్ అమీర్‌వలీ, తండ్రి : మస్తాన్ వలీ, చిరునామా : ఫ్లాట్ నెం. 201, శ్రీ శారద టవర్స్, 5వ లైన్, సీతారామ నగర్, గుంటూరు - 522001. **2) షేక్ మస్తాన్,** తండ్రి : మస్తాన్ వలీ, చిరునామా : ఫ్లాట్ నెం. 201, శ్రీ శారద టవర్స్, 5వ లైన్, సీతారామ నగర్, గుంటూరు - 522001.

బకాయి మొత్తం : ది. 31-05-2023 నాటికి రూ. 56,22,515/- (అక్షరాలా యాభై ఆరు లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల పదిహేను రూపాయలు మాత్రమే) ఒప్పందం చేసుకున్న రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ప్రాపర్టీ - 1 : గుంటూరు - 522001, సీతారామనగర్, 5వ లైన్, సమీప డోర్ నెం. 8-22-24, గుంటూరు, డి.నెం. 439-బి వద్ద శ్రీ శారద టవర్స్ నందు ప్లింత్ ఏరియా 1560 చ॥అ॥లు (కామన్ ఏరియా, ఒక కార్ పార్కింగ్ మరియు టూ వీలర్ పార్కింగ్‌తో సహా) (అవిభక్త వాటా 59.87 చ॥గ॥లు) విస్తీర్ణంతో 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201కి చెందిన 3బెడ్ రూమ్ రెసిడెన్షియల్ ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. కో–ఆర్డినేట్స్ : 16.27896, 80.37884, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 249/2017, తేది : 16-01-2017

రిజర్వు ధర : రూ. 40,85,900/- ధరావత్తు : రూ. 4,08,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 40,860/-

4) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) ఎ) శ్రీ భైరపు తిరుపతిరావు, తండ్రి : భైరపు రాఘవయ్య, డోర్ నెం. 174, ధూళిపాళ్ళ గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403. **1) బి) శ్రీమతి భైరపు గోవిందమ్మ,** భర్త : శ్రీ భైరపు తిరుపతిరావు, డోర్ నెం. 174, ధూళిపాళ్ళ గ్రామం, సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522403.

బకాయి మొత్తం : ది. 07-10-2024 నాటికి రూ. 27,49,742.66/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల నలభై రెండు రూపాయల అరవై ఆరు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఐటమ్ నెం. 1 : భైరపు తిరుపతిరావు గారి పేరిట పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, ధూళిపాళ్ళ గ్రామం, డి.నెం. 378-బి, వార్డు నెం. 7 వద్ద 145.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** తొండపి రోడ్డు, **దక్షిణం :** ఈ ఆస్తికి మరియు అబ్లిగెంట్ స్థలానికి మధ్య జాయింట్ గోడ (ఐటమ్ నెం. 2) మరియు రాయుడి వీరాంజనేయులు మరియు ఇతరులు, **పడమర :** బజారు, **ఉత్తరం :** తూము నీరు, రాయిడి నాగేశ్వరరావు గారి స్థలము, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 489/2013, తేది : 30-01-2013, సత్తెనపల్లి ఎస్.ఆర్.ఓ.

ఐటమ్ నెం. 2 : భైరపు తిరుపతిరావు గారి పేరిట పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, ధూళిపాళ్ళ గ్రామం, డి.నెం. 378-బి, వార్డు నెం. 7 వద్ద 80.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస భూమి. **హద్దులు : తూర్పు :** తొండపి రోడ్డు, **దక్షిణం :** షేక్ చిన్న మీర్జా గారి స్థలము, **పడమర :** రాయిడి వీరాంజనేయులు గారి స్థలము, **ఉత్తరం :** ఐటమ్ నెం. 1. రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5050/2015, తేది : 02-04-2015, సత్తెనపల్లి ఎస్.ఆర్.ఓ. అందులో 151 చ॥గ॥ల స్థలము మాత్రమే పరిగణించబడుతుంది. గూగుల్ కో–ఆర్డినేట్స్ : 16.4144739, 80.0871628

రిజర్వు ధర : రూ. 19,85,000/- ధరావత్తు : రూ. 1,98,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,000/-

5) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) ఎ) శ్రీ పొట్టి చిన్న వెంకట సాంబశివరావు, తండ్రి : శ్రీ పెద్ద రాములు, డి.నెం. 5-177, సన్నిధి వారి వీధి, హెడ్ పోస్టాఫీస్, వినుకొండ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522647. **1) బి) శ్రీమతి పొట్టి మెహర్ సుజాత,** భర్త : శ్రీ పొట్టి చిన్న వెంకట సాంబశివరావు, డి.నెం. 5-177, సన్నిధి వారి వీధి, హెడ్ పోస్టాఫీస్, వినుకొండ, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 522647.

బకాయి మొత్తం : ది. 07-10-2024 నాటికి రూ. 27,31,544.24/- (అక్షరాలా ఇరవై ఏడు లక్షల ముప్పై ఒక్క వేయి ఐదు వందల నలభై నాలుగు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : పల్నాడు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ & సబ్ డిస్ట్రిక్ట్, పోస్టాఫీస్ వీధి, సన్నిధివారి వీధి, బోసు బొమ్మ సెంటర్, సర్వే నెం. 390/1బి7, డోర్ నెం. 15-42, 15-44 (పాత డోర్ నెం. 15-38, 15-39) వద్ద 49.48 చ॥గ॥లు లేదా 41.37 చ॥మీ॥ల విస్తీర్ణంలో గల రెసిడెన్షియల్ ఇల్లు అందలి గ్రౌండ్, ఫస్ట్ & సెకండ్ ఫ్లోర్. **హద్దులు : ఉత్తరం :** అన్నపూర్ణ సత్రం కొట్లు - 23.0 అ॥, **దక్షిణం :** ఖజయం కృష్ణయ్య గారి ఇల్లు - 22.9 అ॥, **తూర్పు :** టంగుటూరి సత్యనారాయణ గారి ఇల్లు - 19.8 అ॥, **పడమర :** మున్సిపల్ సిమెంట్ రోడ్డు - 19.7 అ॥, రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది : 16-12-2015, డాక్యుమెంట్ నెం. 9232/2015, వినుకొండ ఎస్.ఆర్.ఓ., గూగుల్ కో–ఆర్డినేట్స్ : 16.049729, 79.736104

రిజర్వు ధర : రూ. 26,66,000/- ధరావత్తు : రూ. 2,66,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 27,000/-

6) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) అనుమోలు వెంకట రామాంజనేయులు, తండ్రి : వెంకటరత్నం, డి.నెం. 9-9-9, మోతుపల్లి వారి వీధి, కొత్తపేట, గుంటూరు జిల్లా - 522001. **2) చుండి ఫణీంద్ర శ్రీనివాసరావు,** డి.నెం. 2-31, సీతారాంపురం, ఉప్పరపాలెం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా - 522124.

బకాయి మొత్తం : ది. 14-03-2022 నాటికి రూ. 37,31,995/- (అక్షరాలా ముప్పై ఏడు లక్షల ముప్పై ఒక్క వేయి తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : అనుమోలు వెంకట రామాంజనేయులు గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు మెయిన్ రోడ్డు, రాయల్‌రెసిడెన్సీ దగ్గర, నల్లపాడు డి.నెం. 434/4, సమీప డోర్ నెం. 3-73/2 వద్ద మొత్తం 4937 చ॥గ॥ల భూమినందు పడమర ఫేసింగ్‌లో నిర్మించిన వాసంతి టవర్స్ నందు అవిభక్త వాటా 48 చ॥గ॥ల ఆస్తితో పాటు 4వ అంతస్తులోని (స్టిల్ట్ + గ్రౌండ్ + 4వ అంతస్తు) ఫ్లాట్ నెం. 503కి చెందిన 2 బెడ్ రూమ్ నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము. రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3069/2016, తేది : 24-04-2016.

రిజర్వు ధర : రూ. 20,33,000/- ధరావత్తు : రూ. 2,03,300/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 20,330/-

7) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ జయలక్ష్మి కాటన్ సిండికేట్, ప్రొప్రయిటర్ శ్రీ కాట్ల ఏడుకొండలు, తండ్రి : గంగయ్య, డి.నెం. 20-18-133, 12వ లైన్, డి.ఎస్.నగర్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు - 522003. **2. శ్రీ పావులూరి శంకరరావు,** తండ్రి : శివయ్య, డి.నెం. 4-135, తిమ్మాపురం గ్రామం, యడ్లపాడు మండలం, గుంటూరు జిల్లా - 522233. **3) శ్రీ కాట్ల ఏడుకొండలు,** తండ్రి : గంగయ్య, డి.నెం. 20-18-133, 12వ లైన్, డి.ఎస్. నగర్, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు - 522003.

బకాయి మొత్తం : ది. 31-07-2020 నాటికి రూ. 36,41,001.81/- (అక్షరాలా ముప్పై ఆరు లక్షల నలభై ఒక్క వేయి ఒక్క రూపాయి ఎనభై ఒక్క పైసా మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : 1) శ్రీ కాట్ల ఏడుకొండలు, తండ్రి : గంగయ్య గారి పేరిట గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రామచంద్రాపుర అగ్రహారం, సమీప డి.నెం. 25-25-153, డి.నెం. 45/1, ప్లాట్ నెం. 11కి చెందిన 215 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ఇతరులకు చెందిన ప్లాట్స్ స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 12కి చెందిన స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 10కి చెందిన స్థలము. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 6269/2015, తేది : 22-08-2015)

రిజర్వు ధర : రూ. 23,22,000/- ధరావత్తు : రూ. 2,32,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 23,220/-

2) శ్రీ పావులూరి శంకరరావు, తండ్రి : శివయ్య గారికి చెందిన గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రామచంద్రాపుర అగ్రహారం, బ్లాక్ నెం. 9, పట్టా నెం. 1053, సమీప డి.నెం. 25-27-216, డి.నెం. 45/1, ప్లాట్ నెం. 65కి చెందిన 200 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ ఇంటి స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 62కి చెందిన స్థలము, **ఉత్తరం :** రేగుల పరమేశ్వరరావు గారికి చెందిన ప్లాట్ నెం. 66కి చెందిన స్థలము, **దక్షిణం :** ప్లాట్ నెం. 64కి చెందిన స్థలము. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 8570/2011, తేది : 18-07-2011)

రిజర్వు ధర : రూ. 21,60,000/- ధరావత్తు : రూ. 2,16,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 21,600/-

8) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ హలెంపాటి రత్నగిరి, ఫ్లాట్ నెం. 113, వెంకటాద్రి బ్లాక్, స్వామీజీ అపార్ట్‌మెంట్, 6/2, చంద్రమౌళినగర్, గుంటూరు జిల్లా - 522007 & **శ్రీ ఎండూరి బ్రహ్మేశ్వరరావు,** తండ్రి : వీరయ్య, డి.నెం. 2-208, లింగంగుంట్ల, పెదకూరపాడు, గుంటూరు - 522402.

బకాయి మొత్తం : ది. 11-03-2022 నాటికి రూ. 37,22,116/- (అక్షరాలా ముప్పై ఏడు లక్షల ఇరవై రెండు వేల నూట పదహారు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : గుంటూరు జిల్లా - 522307, తెనాలి మండలం, సంగివెలుగు గ్రామం, గుంటూరు రోడ్డు, పెట్రోల్ బంక్ ప్రక్కన, డి.నెం. 11/3 వద్ద అవిభక్త వాటా భూమి 54.60 చ॥గ॥ల ఆస్తితో పాటు ప్లింత్ ఏరియా 1100 చ॥అ॥లు (కామన్ ఏరియాతో కలిపి) రాధా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 405కి చెందిన రెసిడెన్షియల్ ఫ్లాట్. **ఆస్తికి హద్దులు (మొత్తం స్థలము) : తూర్పు :** కట్టా గంగాధర తిలక్ కి చెందిన ఆస్తి, **పడమర :** బలిశెట్టి వెంకటరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** బలిశెట్టి రాధారాణి గారి మిగిలిన ఆస్తి (భూమి యజమాని), **దక్షిణం :** హనుమాన్ పాలెం రోడ్డు, **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము. 16.2935739, 80.6353038, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 879/2016

రిజర్వు ధర : రూ. 24,08,000/- ధరావత్తు : రూ. 2,40,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 24,080/-

9) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) సైలా ప్లాస్టిక్స్, ప్రొ॥ షేక్ రషీద్, డోర్ నెం. 54-8-1961 (కొత్త), పాత డోర్ నెం. 15-14-29, 4వ లైన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు - 522001. **2) షేక్ మహబూబ్‌నిస్సా,** డోర్ నెం. 54-8-1961 (కొత్త), పాత డోర్ నెం. 15-14-29, 4వ లైన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు - 522001. **3) షేక్ రెహ్మాన్ బాబు,** తండ్రి : రషీద్, డోర్ నెం. 54-8-1961 (కొత్త), పాత డోర్ నెం. 15-14-29, 4వ లైన్, ఆర్‌టిసి కాలనీ, పాత గుంటూరు - 522001.

బకాయి మొత్తం : ది. 18-02-2022 నాటికి రూ. 61,26,726/- (అక్షరాలా అరవై ఒక్క లక్ష ఇరవై ఆరు వేల ఏడు వందల ఇరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : షేక్ మహబూబ్‌నిస్సా, తండ్రి : షేక్ మస్తాన్ గారి పేరిట గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, గడిపాడు గ్రామ పంచాయితీ, అగతవరప్పాడు, ఇన్నర్ రింగ్ రోడ్డు, రెహ్మత్ నగర్, డోర్ నెం. 121, 122/ఎ & 128, ప్లాట్ నెం. 147 వద్ద 266.6/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 148, **ఉత్తరం :** 40 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 146

రిజర్వు ధర : రూ. 26,40,000/- ధరావత్తు : రూ. 2,64,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 26,400/-

10) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ సిద్దిక్ బరన్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొ॥ శ్రీ షేక్ సిద్దిక్, షాపు నెం. 25-ఎ, బిఆర్ స్టేడియం, గాలిబ్ మార్కెట్, పొన్నూరు రోడ్డు, గుంటూరు - 522001. **2) శ్రీ షేక్ సిద్దిక్,** తండ్రి : ఎస్.కె. సైదా, డి.నెం. 17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైన్, గుంటూరు - 522002. **3) శ్రీ షేక్ జులేఖా,** భర్త : సిద్దిక్, డి.నెం. 17-12-293/1, గొలుసు కొండలరావు నగర్, 5వ లైన్, గుంటూరు - 522002. **4) శ్రీ షేక్ అక్బర్,** తండ్రి : షేక్ సలీమ్, డి.నెం. 18-13-40, సయ్యద్ ఖాన్ వీధి, విష్ణు బజారు, గుంటూరు - 522001

బకాయి మొత్తం : ది. 09-04-2021 నాటికి రూ. 30,27,117.88/- (అక్షరాలా ముప్పై లక్షల ఇరవై ఏడు వేల నూట పదిహేడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : శ్రీ షేక్ సిద్దిక్ గారి పేరిట కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, అగతవరప్పాడు గ్రామం, అగతవరప్పాడు డి.నెం. 121, 122/ఎ1 మరియు 128 వద్ద ప్లాట్ నెం. 193కి చెందిన 266 6/9 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలము. **హద్దులు : తూర్పు :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 178 కి చెందిన భూమి, **ఉత్తరం :** ప్లాట్ నెం. 192 కి చెందిన భూమి, **దక్షిణం :** 33 అ॥ వెడల్పు రోడ్డు. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 8378/2014, తేది : 23-03-2014)

రిజర్వు ధర : రూ. 28,80,000/- ధరావత్తు : రూ. 2,88,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 28,880/-

11) ఋణగ్రహీతలు / కో అబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ స్నేహ అగ్రో ఇండస్ట్రీస్, ప్రొ॥ దుగ్గింపూడి మల్లికార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, పల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **2) శ్రీ దుగ్గింపూడి మల్లికార్జునరెడ్డి,** తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, పల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **3) శ్రీ శిరసాని వీర రాఘవయ్య,** తండ్రి : రఘురామయ్య, డి.నెం. 10-78, పల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా.

బకాయి మొత్తం : ది. 31-10-2017 నాటికి రూ. 51,22,071/- (అక్షరాలా యాభై ఒక్క లక్ష ఇరవై రెండు వేల డెబ్బై ఒక్క రూపాయి మాత్రమే) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీ దుగ్గింపూడి మల్లికార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 509/2 వద్ద ప్లాట్ నెం. 26, 27, 28 వద్ద 450 చ॥గ॥లు (మొత్తం విస్తీర్ణం ఎకరా 3.07 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 29కి చెందిన స్థలము, **పడమర :** ప్లాట్ నెం. 15, 16, 17 లకి చెందిన స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 25 కి చెందిన స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8934/2015, తేది : 29-10-2015)

రిజర్వు ధర : రూ. 16,20,000/- ధరావత్తు : రూ. 1,62,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 16,200/-

ఆస్తి నెం. 2 : శ్రీ దుగ్గింపూడి మల్లికార్జునరెడ్డి గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 509/2 వద్ద ప్లాట్ నెం. 23, 24, 25 వద్ద 450 చ॥గ॥లు (మొత్తం విస్తీర్ణం ఎకరా 3.07 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 26కి చెందిన స్థలము, **పడమర :** ప్లాట్ నెం. 18, 19, 20 లకి చెందిన స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 22 కి చెందిన స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8935/2015, తేది : 29-10-2015)

రిజర్వు ధర : రూ. 16,20,000/- ధరావత్తు : రూ. 1,62,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 16,200/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ebkray.in** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ–వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / హామీదారులకు వారిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని చట్టం 8(6) / రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 08-10-2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ